# ముంచుతెర

## పులాపు బాల కేశవులు



ఆ రోజు రథోత్సవం. ఎక్కడ చూసినా రంగు రంగుల దుస్తులతో యువతీ యువకులు జంటలు జంటలుగా అటు ఇటు తిరుగుతున్నారు. ఆ గుంపులలో నలుగురు యువతులు ప్రత్యేక అలంకారంతో శోభిస్తున్నారు. వారి నడకే ప్రత్యేక తీరులో వుంది.

దారిలో ఒక గాజుల దుకాణంలో ఒక యువకుడు గాంధీమహాత్ముని 'సత్యశోధన' అనే గ్రంథాన్ని చదువుతూ కూర్చున్నాడు. ఆ నలుగురు యువతులు తన దుకాణానికి వచ్చింది కూడా కానక అతడు పుస్తకం చదువుతూ వుండటంలో నిమగ్నుడై వున్నాడు. వారికి కోపం వచ్చింది. అతడు తనవేపు కూడా చూడక పుస్తకం చదువుతూ వుండటం వారికి ఆశ్చర్యం వేసింది.

మాటకారైన వారిలోని ఒక యువతి, "ఏమయ్యా! ఈ దుకాణంలో యజమాని ఎవరూ లేరా?" అంటూ అడిగింది.

అప్పుడతడికి తను చేస్తున్న పనేమిటో అర్థమైంది. "ఇదిగో ఉన్నాను, మీకు ఏమేమి గాజులు కావాలి?" అంటూనే అతడు గాజులను తీసి, చూపాడు. అనేక రంగులలో వున్న గాజులను చూసి, నలుగురిలో ఒకామె ముందుకు వచ్చింది.

ఆమె కోరిన గాజులను తీసి ఆమె చేతులకు తొడిగాడు. అలాగే- రెండవ యువతి- మూడవ యువతి, కూడ గాజులను వేసుకొన్నారు. నాల్గవ యువతి- అతడి ప్రక్కనే వున్న పుస్తకాన్ని, అతడి ముఖాన్ని మార్చి మార్చి చూస్తూ నిలిచింది.

"ఏమమ్మా, మీకు కూడా గాజులు కావాలా?" అంటూ అడిగాడు. అప్పుడుగాని ఆమెకు అర్థం కాలేదు, అక్కడ ఎందుకు నిల్చున్నదీ. కావాలని అర్థమిచ్చేటట్లుగా తలను వూపి కూర్చుంది. తక్కిన ముగ్గురు అమ్మాయిలు, "సరిమళం, మేము ప్రక్క దుకాణంలో వుంటాం. నీవు గాజులు వేయించుకొని అక్కడికి రావే!" అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయారు.

అతడు- ఆమెకు గాజులను తొడగసాగాడు. మొదట గాజును తీసి ఆమె వ్రేళ్ళపైన నెమ్మదిగా తొడగసాగాడు. కొంచెం దూరం వెళ్ళితే అది పూర్తిగా ఆమె చేతిని అలంకరిస్తుంది. ఈలోపలనే అది పగిలిపోయింది. అందుకతడు ఏమీ అనుకోక మరో గాజు తీసి తొడిగాడు. అది కూడా పగిలిపోయింది. మూడోది...నాల్గోది...ఐదోది...ఇలా పగిలిపోయాక ఆరో గాజును తీశాడు. దాన్ని తొడుగుతూ వుండగా అతడి చెయి కూడా వణకసాగింది. ఆమె చెయి కూడా వణకసాగింది. అతడు ఎంత ప్రయత్నించినా తన చేతి వణుకును మాత్రం ఆపుచేయలేకపోయాడు.

అంతవరకు తలను వంచుకునే వున్న అతడు, ఆమె కూడా ఒకసారి తలలు పైకెత్తారు. ఇద్దరి కళ్ళూ కలుసుకొన్నాయి. ఏవేవో మాట్లాడుకొన్నాయి. అధరాలు మెదిలాయి తప్ప నోటంట మాటలు వెలువడలేదు. శరీరమంతా గగుర్పాటు యేర్పడింది. చెమట పట్టేసింది. మందహాసం చేశారు. ఎందుకు నవ్వారు! అనేది ఇద్దరికీ తెలియదు. ఆ స్థితిలో వారిని ఎవ్వరైనా చూడటం తటస్థపడితే, పిచ్చివాళ్ళు అని తప్పనిసరిగా అంటారు.

తిరిగి ఆమె తలను వంచేసుకొంది! అతడు గాజులను తొడుగుతున్నాడు. ఇప్పుడు గాజులు పగిలిపోలేదు. ఆమె చేతికి సరిపోయే గాజులను తీసి, ఆమెకు తొడుగుతూ ఆమె చేతి అందాన్ని చూస్తూ మురిసిపోతున్నాడు. ఇంతకు ముందు అతడు ఎంత మందికో

గాజులు వేశాడు. అతడికో ఈ విధమైన మార్పు కనిపించలేదు నేడు ... అతడిలో ఈ మార్పు రావడానికి కారణం ?...

ఆమె - అతడు గాజులు తొడిగే పద్ధతిక ఆనందించటంతో బాటు అతడి ముఖాన్ని చూసి కూడా వింతో మురిసిపోతూ వుంది. ఉద్రేక పూరితమైన అతడి రూపం నెమ్మది నెమ్మదిగా ఆమె హృదయంలో హత్తుకుపోసాగింది. ఆ భావాన్ని రండి తప్పించుకోటానికి ఆమె వింతగానో ప్రయత్నించింది, కాని... సాధ్యం కాలేదు.


ఉరకలు వేసుకుంటూ వచ్చే ప్రవాహాన్ని ఆపగలం కాని, ప్రేమను ఆపటం వీరికి సాధ్యపడుతుంది? గాజులను వేయటం అయిపోయింది. అయితే అతడి నుండి మాత్రం ఆమె తన చేతిని తీసుకోలేదు. అతడు కూడ ఆమె చేతిని విడచిపెట్టే స్థితిలో లేడు. ఇద్దరూ ఒకరి — నొకరు ఆశతీరా చూసుకోసాగరు. హృదయంలో అలలు రేపించే ఉద్రేకాన్ని అణచుకోటానికి అతడు వింతో ప్రయత్నించాడు. మాట ఒకటి కూడా బయటకు రాలేదు.

ఆమె స్థితి కూడ అలాగే వుంది. ఈ పరిస్థితులలో— ప్రక్క దుకాణానికి వెళ్ళిన ఆమె స్నేహితులు ఓపిక సడలి అక్కడికి రావటంతో వారు తమ ఉద్రిక్తతను ఏదో విధంగా ఆపుకొన్నారు. అతడు— ఆమెను చూశాడు. ఆమె— అతన్ని చూసింది. వారిద్దరి కండ్లలో నీళ్ళు తిరగసాగాయి. ఎడబాటు మూలంగా ఏర్పడిన బాధ ఇద్దరి ముఖాలలోనూ స్పష్టంగా కన్పించ సాగింది. అతడు— ఆమెను చూస్తూనే దుకాణంలో కూర్చుండి పోయాడు. ఆమె తిరిగి తిరిగి చూస్తూనే తన స్నేహితులతో కలిసి వెళ్ళిపోతూ వుంది. ప్రజల గుంపులో ఆమె అదృశ్యమై పోయింది. ఆట తర్వాత అతడు అక్కడ కూర్చుండలేక పోయాడు. లేచి, వాళ్ళు వెళ్ళిన వేపే నడిచాడు. వెళుతూ వున్న వారి నందరినీ పరిశీలించి చూశాడు. అతడు వెతుకుతూ వున్న పరిమళం తప్ప తక్కిన వారందరూ కన్పించారు. దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేశాడు. ఆమె అక్కడ వుంటే కదా అతడి కంటికి కనిపించటానికి? ఆమె— కారులో ఎక్కి అతడివేపు చూస్తూనే వెళ్ళిపోయిందనే విషయం అతడికి ఎలా తెలుస్తుంది?

"ఆడదాన్ని తాకినపుడు కాగితాన్ని తాకినట్టే వుండాలి" అంటూ చెప్పిన మహాత్మా గాంధి మాటను అమలు జరిపాడతడు. ఇంతకు పూర్వం అనేకమంది యువతుల చేతులను పట్టుకొని, ఏవిధమైన ఉద్రేకం లేకుండా గాజులు వేశాడు. ఈనాడు పరిమళానికి గాజులు వేస్తున్నప్పుడు కూడ అతడి మనస్సు ఆ విధంగానే వుంది. అయితే— అయిదు గాజులు పగిలిపోయిన తర్వాత ఆ ఉద్రిక్తత ముండ్లతో నిండిన పువ్వులపై పండుకొన్నట్టుగా వుంది. ఈ స్థితి ఎందుకు ?

* * *

మూడు సోమవారాలు ఎలాగో గడిచిపోయాయి. అతడి మనస్సులో నుండి ఆమె మాత్రం యింకా మాయం కాలేదు. ఆమెను తలుచుకొంటూనే అతడు కుమిలి పోయాడు. అతడి బాధను చూసి జాలిపడిన మిత్రులు కారణం అడిగారు. అతడు జవాబు ఏమీ చెప్పకుండానే మందహాసం చేసి వెళ్ళిపోయాడు. అతడిని పట్టుకొని వధిస్తున్న బాధ ప్రేమారుగ్మత అని వారికి తెలిస్తేగా — ?



# మంచు తెర

ఆ వాడు విస్టేటులో జరుగనున్న ఉత్సవం సందర్భంలో గాజుల దుకాణాలు వేయడానికి అతడి మిత్రులు బయలుదేరారు. అతడు కూడ మనసు లేకపోయినా బయలుదేరాడు. ఆ మరుసటి రోజు ఉత్సవం కనుక ప్రజల హృదయాలు ఆనందంతో నిండి వున్నాయి. చిన్నవారి దగ్గర నుంచి పెద్దవారి వరకు- కొత్తబట్టలు ధరించి కొత్తదనంతో కనిపించారు. వారి మధ్యనే అక్కడవున్న ఇంటి వెనుక వేపున బట్టలను ఆరవేస్తూ వుంది పరిమళం — ఆమెను చూడగానె భగవంతుణ్ణి దర్శించినట్టయింది- అతడికి. ఆ స్థలం వీధి గాకపోయినట్టయితే అతడు అక్కడ సాష్టాంగం చేసి వుండేవాడు. నెమ్మదిగా ఆమె దగ్గరకు చేరుకోవాలని అతడి ఆత్రుత. ఆమె పేరు కూడ నాలిక చివర వరకు వచ్చింది. ఏ విధంగా— ఏ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమెను పేరు పెట్టి పిలవటం ? కొంచెం తగ్గాడు. చిన్నంతా— అంతెందుకు కొంచెం సేపటివరకు-ఆమెను చూడగానే గంటల కొలది మాట్లాడేయాలను కొన్నాడు. అతడు ప్రత్యేకంగానే కల్పుకోవటం చేత ఆమెను పేరు పెట్టి పిలవటానికి అతడికి ధైర్యం చాల్లేదు. ఒకవేళ ఆమె అతణ్ణి మరచిపోయి వుంటే ? ఈ విషయమును తలచుకొన్న వెంటనే అతడికి వణకు పుట్టుకొంది. అలా ఎప్పుడూ జరిగుండదు, అంటూ నోరు విప్పే అన్నాడు.

బట్టలను ఆరేస్తున్న పరిమళం— తన వెనుక ఎవరో వస్తున్న సందడి వినిపించగానే అదరిపాటుతో వెనక్కు తిరిగిచూసింది. అక్కడ ఎవరిని చూడాలి ? అంటూ ఆమె తపించి పోతుందో అతడే అక్కడ నిలిచి వున్నాడు. ఆమె చూస్తూ వుంది. కలా ? లేక వాస్తవమా ?...

అతడు రెప్ప వేయకుండా ఆమెను చూస్తూ వున్నాడు. ఆమె అలో చన రథోత్సవం నాటికి పరుగెత్తింది. నెమ్మదిగా అడుగులు వేస్తూ అతడి దగ్గరకు వచ్చింది.

"నేను గుర్తున్నావా నీకు" అంటూ అడిగడు, నెమ్మదిగా గుటకలు మింగుతూ.

ఆమె నెమ్మదిగా నవ్వుతూ తలను ఆడించింది.

"నిజంగా నువ్వు నన్ను మర్చిపోలేదా?"

"లేదు" అనేదానికి సంజ్ఞగా ఆమె తలను తిరిగి ఆడించింది.

"అలా అయితే... పరిమళం... నీ... నీవు.. నన్ను..." అంతకు మించి మాటలు బయటికి రాలేదు.

అతడి తడబాటు గమనించి ఆమె నవ్వింది. ఆమె నవ్వుకు మురిసిపోయి, తన్మయుడై తన కన్నులతో ఆమెను మింగేస్తున్నాడు. అతడి చూపులకి భరించలేక ఆమె కొంచెం తలవంచబడింది.

"పరిమళం,ఆనాడు నిన్ను చూసినపటి నుండి నీ జ్ఞాపకం నన్ను వేధిస్తూనే వుంది. నేను పడిన బాధ... అబ్బబ్బ ? చెప్ప వలవిగాదు. ఈ స్థితి ఎందుకు? నేను ఆలోచించి చూశాను దానికి జవాబు కనిపించలేదు. నా హృదయంలో నుండి ఎవరో పరిమళం... పరిమళం... అంటూనే వున్నారు. ఈ అనుభవాన్ని ఇంతకు ముందు పొంది ఎరుగను. ఇది ఎందువేత నంటావు పరిమళ?" అన్నాడు అతను.

పరిమళం కన్నుల ఓరగా కన్నీటి బిందువులు చేరాయి. ఆమె- అతన్ని చూసింది. అధరాలు చెదిరాయి. అయితే- మాటలు మాత్రం వెలువడలేదు.

అతడు పొందిన అనుభవాన్నే ఆమెకూడ పొందసాగింది. అతడు దాన్ని నోరు తెరచి చెప్పాడు. కాని— ఆమె అనలేక పోయింది. కారణం- స్త్రీకి ఉండవలసిన సిగ్గు ఆమెను చెప్పటానికి అడ్డుపడింది.

ఆమె మౌనం అతనిలో ఒకవిధమైన ఆత్రుతను కలిగించింది "ఏమిటి పరిమళం! నేను మాట్లాడుకొంటూనే పోతున్నాను. నీవు మాట్లాడకుండా తల వంచుకునే వున్నావే? నీ కంఠం వినాలనే నా ఆత్రుతను నీవు కొంచెమైనా తెలుసుకోలేదా! లేక నేను మాట్లాడుతున్నది నీకు నచ్చలేదా?" అన్నాడు కొంచెం కోపంతో.

"అదేమీలేదు. నిన్ను చూసిన ఆనందంలో ఏమి మాట్లాడాలో తెలియటంలేదు మీరు మాట్లాడుతూనే వుండండి,నేను వింటూనే వుంటాను" అంది ఆమె.

"పరిమళం"

"ఏం !"


"హృదయపూర్వకంగా నన్ను వాంఛిస్తున్నావా ?"

"ఊ"

"ఏమిటి ఊ ? మాట్లాడవా ?"

ఆమె తలను ఆడించింది.

"నన్ను ఎందుకు వాంఛిస్తున్నావు ?"

MCA-NR-56 TEL

"తెలియదు"

"ఏమిటి, తెలియదా ?" ఆతృతతో అతడు ప్రశ్నించాడు.

ఆమె మందహాసం చేసింది. అతడు చిరునవ్వు నవ్వాడు.

"పరిమళం! నేను రేపు రాత్రి తొమ్మిది గంటలకల్లా ఇక్కడికి వస్తాను. నీవు కూడా రా— నీతో చాల మాట్లాడాలి. మన ముందు కాలానికి తగిన మంచి నిర్ణయానికి రేపు వద్దాం." అన్నాడతడు.

ఆమె దిగాలుపడింది.

"ఎందుకు దిగాలపడతావు. ఇంటిలో అందరూ వుంటారనా ? వాళ్ళందరూ రేపు ఇక్కడ జరిగే నాటకాన్ని చూడటానికి వెళ్తారు కదా ? మరచిపోవద్దు నీ గురించి ఎదురుచూస్తూ వుంటాను." అన్నాడతడు.

పరిమళం తలను ఆడించింది. అతడు అలా వెళ్ళాడు. అతడు అక్కడ నుండి వెళ్ళిపోయిన వెంటనే ఏదో పాటను నోటిలో పాడుకొంటూ వెనుకకు తిరిగింది. అక్కడ ఆమె అక్క కోపంతో నిలుచుని వుంది.

"ఎవరతడు ?"

ఈ మాటలు ఆమె నోటి నుండి అగ్నిపర్వతం బద్దలైనట్టు వెలువడ్డాయి.


"ఆయన... ఆయన గాజుల ఆసామీ అక్కా—"

"గాజుల ఆసామితో నీ కెందుకే వంటరిగా మాటలు ?"

"ఆయన...ఆయన..."

"ఓహో! అంత దూరం వరకూ వచ్చిందా? నిన్ను ఇక ఇక్కడ వుండనిచ్చినట్టు గాతే ప్రమాదమే. రేపేదైనా జరిగితే అమ్మకు, నాన్నకు నేను ఏమని బదులు చెప్పాలి. మన గౌరవాన్ని మంటగలిపేటట్టు వున్నావే!" అంటూ ఆమె లోనికి వెళ్ళిపోయింది.

ఆమె— ఏదో దొంగతనంచేసి పట్టుబడిన దానిలా తల వంచుకొని లోనికివెళ్ళిపోయింది. ఆమె అక్క తన భర్తతో వెంటనే జరిగిన విషయాన్ని తెలియజేసి, తన తల్లిదండ్రుల యింటికి పంపేసింది. ఆ ఎస్టేటులో జరిగే ఉత్సవాన్ని చూడటానికని ఆమె తన అక్క దగ్గరకు వచ్చింది. నేడు ఆమె ఆ ఉత్సవాన్ని చూడకుండానే వెళ్ళిపోతూ వుంది. ఆమెకు ఉత్సవాన్ని చూడకుండా వెళ్ళిపోతున్నానే అనే బాధ పిసమెత్తు కూడ లేదు.




తన మనస్సును ఆకట్టుకొన్న వానితో ఒక మాట కూడ మాట్లాడకుండా వెళ్ళిపోతున్నానే అనే బాధ మాత్రం ఆమెను పీడించసాగింది అనాడు చూసింది. ఈనాడు మాట్లాడింది. ఈ లోపల వారి మధ్య ఎడబాటు కలిగిందే...

ఏడ్చింది. ఏడ్చి ఏడ్చి ఆమె కళ్ళు వట్టిపోయాయి. అతడి పేరు కూడ ఆమెకు తెలియదు. తెలియకపోయి నప్పటికి, తక్కిన గాజుల ఆసామిలను అడిగి తెలుసుకోవచ్చును. ఇప్పుడు ఏమి చేయటం? హృదయభారంతో పరిమళం వెళ్ళిపోయింది. ఆమె మనో వేదనను లక్ష్యపెట్టకుండా ఆమె ఎక్కిన కారు అరవై మైళ్ళ వేగంతో నగరంవేపు ప్రయాణిస్తూ వుంది.

మరుసటి రోజు రాత్రి భగ్న హృదయంతో అల్లాడుతూ అతడు బసకు చేరుకున్నాడు. దుఃఖం, ఏమరిపాటు— రెండూ ఒకేసారి అతడికి ఏర్పడటం చేత జబ్బు చేసింది. అనాడే ఎస్టేటును విడిచి బయలు దేరాడు.

*　　*　　*

నాలుగు సంవత్సరాలు నాలుగు రోజులుగా గడిచిపోయాయి. అనాడు రథోత్సవం. అనాడతడు వివేకానందుని జీవిత చరిత్రను చదువుతూ కూర్చున్నాడు. మతాన్ని అభివృద్ధి పర్చటానికి వివేకానందుడు బ్రహ్మచర్యను అవలంబించాడు. పరిమళం అతని హృదయంలో మొలక లెత్తించిన ప్రేమను అభివృద్ధి పర్చటానికి గాను యితడు బ్రహ్మచారిగా కనిపిస్తున్నాడు.

ఈ పరిస్థితులను అన్నింటిని తలచుకొంటూ అతడు నిట్టూర్పును విడుస్తుండగా, ఎక్కడ నుండో వచ్చి ఒక చిన్న బాలిక అతడి దగ్గర నున్న పుస్తకాన్ని లాక్కుంది. "మామా! మామా! నాకు గాజులు కావాలి ?" అంది

అతడు కూడ చదవటం మానివేసి, ఆ బాలికకు గాజులు వేయటానికి తయా

## నా కవిత

నా కవిత
రాకాశశి
వెన్నెల లూరించడం
వెలుగులు ప్రసరించడం
దాని ధర్మం
గుండెలకు మధువు లందించడం
విందుగా బ్రతుకులు పండించడం
దాని ధర్మం
ప్రపంచానేకానందం పంచడం
ప్రజలను పరవశాత్ముల గావించడం
దాని ధర్మం
నా కవిత
రాకాశశి.

— తిరునగరి.

ఆంధ్రా మెట్రిక్యులేషన్
ENGLISH/TELUGU MEDIUM
ఆంధ్రా INTER, B.A & B.Com.
క్లాసులు ప్రారంభించబడినవి.
Prospectus : ఉచితము
**Venus Tutorial College**
59, Usman Road, T. Nagar,
MADRAS-17.

డా.పి వి.కె.రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్


వైద్య విద్వాన్ — వైద్యాచార్య హస్త ప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.
రావూస్ క్లినిక్,
ఓ.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

అందరికి ఉపయోగపడు
పుస్తకములు

| | |
|---|---|
| ఎలక్ట్రిక్ అండ్ రేడియో గైడ్ | 15—00 |
| సులభపద్ధతిలో టి.వి. సర్వీసింగ్ | 20—00 |
| సెక్స్ అట్లాన్(యు.ఎస్.ఏ.పబ్లికేషన్స్) | 12—00 |
| 60 పడకింటి రంగుల ఫొటోలు | 12—50 |
| కోక్కొశాస్త్రం 88 బొమ్మలతో | 12—50 |
| ఫొటోగ్రఫి కళ | 10—00 |
| వివాహ జీవితం | 10—00 |
| ప్రత్యేక వ్యక్తిగత ఫొటో అల్బమ్ | 30—00 |
| కామశాస్త్ర (వాత్సాయన) | 15—00 |
| డ్రాయింగ్ మరియు ప్రింటింగ్ | 10—00 |
| టైలరింగ్ మరియు కటింగ్. | 10—00 |

పోస్టేజి రు 4/– అదనము
**Star Book Depot (A.P.)**
Chhapeti, Aligarah (U.P.)




# మంచు తెర

రయ్యాడు మొదటి గాజు పగిలిపోయింది. ఆటు తర్వాత– ఒకటి వెంబడి ఒకటిగా అయిదు గాజులు పగిలిపోయాయి. అతడి ఆలోచన పరిమళం వేపు మళ్ళింది.

"ఏమిటి మామయ్యా, అలా చూస్తావు ?" అంటూ అడిగింది — ఆ బాలిక.

"ఏమి లేదమ్మా ?" అంటూనే అతను గాజులను తీసి, తొడగసాగాడు.

ఆ సమయంలో శాంతీ ! శాంతీ ! అని పిలుస్తూ ఒక స్త్రీ అక్కడికి వచ్చింది. అతడు– ఆమెను చూశాడు. ఆమె కూడా అతన్ని చూసింది. ఇద్దరూ విద్యుత్ఘాతానికి గురైనట్లుగా కనిపించారు.

"అమ్మా ! మామయ్య వేసిన గాజులు పగిలిపోయాయమ్మా" అంటూ చప్పట్లు చరుస్తూ వచ్చింది శాంతి. పగిలిపోయిన గాజులను ఆమె చూసింది, అతడూ చూశాడు. ఇద్దరి కళ్ళల్లోను నీరు !

అప్పుడు, "పరిమళం ! శాంతికి గాజులు వేయటం అయిపోయిందా ?' అంటూనే ఆమె భర్త కూడా అక్కడికి వచ్చాడు.

"అయిపోయింది" అందామె – కన్నుల నిండా వుండిన కన్నీటిని భర్తకు తెలియకుండా పైట చెంగుతో తుడుచుకుంటూ.

అతడొక వెండి నాణాన్ని తీసి ఇచ్చాడు. దాన్ని అతడు– గాజుల దుకాణం యజమాని పుచ్చుకొని శాంతి చేతిలో పెట్టాడు.

పరిమళం భర్త అతన్ని ఆశ్చర్యంగా చూశాడు.

"శాంతి మంచి అమ్మాయి. నా జ్ఞాపకార్థం ఈ గాజులను వుండనియ్యండి !" అన్నాడు అతడు.

"నీవు మంచి మామయ్యవు !" అంది శాంతి, తన తండ్రి ఒడిలో కూర్చొనే వుండి.

వాళ్ళు బయలు దేరారు. అంత వరకు బంధింపబడివున్న కన్నీరు ప్రవహిస్తూ వచ్చే సెలయేరులా ఒక్కసారి ఉరకలు తీస్తూ వచ్చింది. వాళ్ళు వెళ్ళిపోతూ వుండటం అతడు చూస్తూనే వున్నాడు. ఆ ముగ్గురి మూర్తులు అతడికి ఛాయా ప్రాయంగా కనిపిస్తున్నారు. అవును, అప్పుడు అతడి కన్నుల పై మంచుతెర పడింది.